# చక్కని తీర్పు

బాలా కాలం క్రిందట ఒక గ్రామంలో ముగ్గురు దొంగలు వుంటూండేవారు. ముగ్గురూ కూడా దొంగతనంలో ఆరితేరినవారే! ముగ్గురు దొంగలూ కూడా దొంగతనం కలిసి చేస్తూవుండేవారు. అదీ...సంవత్సరానికి ఒక్కమారే!- ముగ్గురూ కూడా ఒక అమావాస్య రాత్రి, బాగా డబ్బున్నవారిఇంట్లో దిగి, సంవత్సరానికి సరిపోయే సొమ్ము దోచుకొని వచ్చేసేవారు. అంతే! తిరిగి వాళ్లు మళ్లీ సంవత్సరమే దొంగతనంకు వెళ్లేవారు. అంతవరకూ హాయిగా తిని కూర్చునేవారు!

అలవాటు ప్రకారం ముగ్గురూ కూడా ఆ సంవత్సరం, ఆ వూరి రాజుగారి ఖజానా ఖాళీ చెయ్యడానికి నిశ్చయించుకున్నారు. ముందు వాళ్ళలో ఒకడు వెళ్లి ఖజానాకు దారి మొదలయిన విషయాలన్నీ తెలుసుకొని వచ్చాడు- ఆ రాత్రే ముగ్గురూ వెళ్లి ఖజానా దోచేశారు!

ఇంకేముంది!... ఈ విషయం రాజ్యంలో పొక్కిపోయింది. ఎవరి నోటమాసినా ఇదేమాట- "ఎవరో దొంగలు రాజుగారి ఖజానా దోచేశారుట!" అని. ఖజానా ఖాళీ అయితే యేమన్నా వుందా?...ఆ డబ్బుతో నే కదా- అన్ని సౌకర్యాలూ జరగాలి!

ఈ విషయమై రాజుగారు ఆలోచించి, అన్ని గ్రామాలకూ భటుల్ని పంపి, ప్రతీ యింటినీ సోదా చెయ్యవలసిందిగా ఆజ్ఞాపించారు.

పిళ్లా సుబ్బారావుశాస్త్రి

ఇది విని, ముగ్గురు దొంగలూ కూడా వారికి వంట చేసిపెట్టే అవ్వ యింట్లో, దొడ్లో పెద్ద గొయ్యితీసి, అందులో భద్రంగా ధనం దాచి. యథాప్రకారం మన్ను కప్పేశారు, తర్వాత దాని మీద, పైపైన మాత్రం ధనియాలు, పెసలు మొదలయినవి చల్లి, నీళ్లు చిమ్మేశారు మొక్కలు మొలిచేందుకు! అవ్వకు చెప్పి ముగ్గురూ కూడా... ఆ గ్రామం వదలి పారిపోయారు.

ముగ్గురూ వూరవతల ఒక పాడుబడ్డ దేవాలయంలో కూర్చున్నారు ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ. మాటల సందర్భంలో, ముగ్గురిలోనూ ఎక్కువభాగం ఎవరికి ధనం రావాలన్న సందేహం కలిగింది.

"నాకు ఎక్కువ రావాలి! ఎందువల్లనంటే- నేను ఖజానాతలుపు అతినేర్పుతో తీసి, ఎంతో భద్రంగా ధనసంచులు బయటకు తీసుకు వచ్చాను. కాబట్టి నాకే ఎక్కువ భాగం రావాలి!" అన్నాడు మొదటి దొంగ.

"ఖజానా తలుపులు ఎంత నేర్పుగా తీయగలిగినా, స్థలం తెలియనప్పుడు యేం లాభం? ధనమున్న స్థలం ముందు తెలియాలి. ఆ ఖజానా వున్న స్థలం నేను కనుక్కున్నాను కాబట్టి, ధనంలో ఎక్కువభాగం నాకు రావాలి!" అన్నాడు రెండో దొంగ.

ఇది విని మూడో దొంగ అన్నాడు— "ఆపండి! న్యాయంగా అయితే, నాకు ఎక్కువభాగం రావాలి! నేను అతినేర్పు చూపించి నా బలం ఉపయోగించి 'ఖజానా' దగ్గరవున్న కావలివాళ్ళను, శబ్దం రాకుండా చంపేశాను. వారు చావకుండా ఉంటే—నువ్వు ఖజానా యెక్కడవున్నదో తెలుసుకున్నందువల్ల గాని, నీ నేర్పు ఉపయోగించి తాళాలుతియ్యడంవల్ల గాని యేమీ లాభం లేదు! వారు బ్రతికివుంటే వాళ్ళకు దొరికిపోయేవాళ్లంగూడా! కాబట్టి నాకు ఎక్కువ రావాలి!" అని. ఇక ముగ్గురూ 'నాకంటే' 'నాక'ని తగవులాడుకోసాగారు.

ఇంతలో రాజభటుల్లో ఒకడు- "అదిగో...దొంగలు! పట్టుకోండి!!" అని ఎలుగెత్తి అరిచాడు. ఇంకేముందీ, ముగ్గురూ కాళ్లకు బుద్ధి

చెప్పారు. వారిని రాజభటులు కొంబడించారు.

ఇద్దరు ఒకదారిని, ఒకడు మరో దారిని పారిపోయారు. ఆ యిద్దరూ మూటతో వెళ్ళిపోయారు. మూడో వాడు మాత్రం చీకటిపడే వేళకు, రొప్పుకుంటూ, అతి కష్టంమీద ప్రాణాలతో అవ్వ యింటికి వచ్చాడు.

"ఏం, నాయనా! ఇలా రొప్పుకుంటూ వచ్చావేం? వారిద్దరూ యేరీ?" అని అడిగింది అవ్వ.

"వాళ్లు అక్కడ వున్నారులే!" అన్నాడు ఆయాసంగా మూడో దొంగ— "ఎక్కడ?" అన్నాదామె. "తర్వాత చెబుతాను. ముందు అన్నం పెట్టు!" అన్నాడు దొంగ.

భోజనం అయినతర్వాత-"ఏమీ లేదు! ఆ రాజభటులు 'యిల్లు' కూడా తవ్వి మరీ, సోదాచేస్తున్నారట! అందువల్ల దీనికి మరో రహస్యస్థలం వెతికాము. వారిద్దరూ కూడా అక్కడే వున్నారు. ఈ ధనం అక్కడ దాచేస్తే బ్రహ్మరుద్రుడికి కూడా యీ విషయం తెలీదు! నువ్వు త్వరగా ఆ ధనం యివ్వు! ఊఁ...పద...!! వాళ్ళు నాకోసం ఎదురుచూస్తూవుంటారు. లే-" అని తొందర చేశాడు మూడోవాడు. అవ్వ నిజమే ననుకున్నది.-ఆ ధనం అంతా మూటలో కట్టి యిచ్చి-"నాకెందుకో భయంగా వున్నది నాయనా!...మీరు యిచ్చేప్పుడు 'మేంముగ్గురం వస్తే కాని యివ్వకు' అని చెప్పారు! ఇప్పుడేమో ఒక్కడివీ వచ్చావాయె!" అని అన్నది.

"అదేమిటిఅవ్వా! ముగ్గురమూ అన్నదమ్ముల్లా ఎన్నో ఏళ్ళుగా మెలుగుతున్నాంకదా! ఆ మాత్రం నమ్మకం లేదా?" అన్నాడుదొంగ. తర్వాత ఆ ధనంమూటతో పారిపోయాడు దొంగ.

మూడురోజుల తర్వాత దొంగతనం గొడవ తగ్గింది. రాజభటులు కూడా వెళ్లిపోయారు. అప్పుడు మిగిలిన దొంగలిద్దరూ అవ్వదగ్గరకు వచ్చారు.

"మూడోవాణ్ణి, అక్కడ కావలి వుంచారా?" అని అడిగింది అవ్వ. ఇది విని వాళ్లు ఆశ్చర్యపోయారు.

"ధనం జాగ్రత్తగా వుందా?" అని అడిగింది తిరిగి. వారికి మరింత ఆశ్చర్యం వేసింది.

"ఏమిటలా చూస్తారు?-మాట్లాడరేం?"

"అసలు డబ్బు భద్రంగా వుంచావా?" అన్నాడు అవ్వతో అందులో ఒకడు.

"డబ్బా?...ఎక్కడిదీ?" అన్నదామె.

"బావుంది! భూమిలో పాతిపెట్టినది. ఏమయిందీ?" అని అడిగారు వాళ్లు.

"ఇచ్చేశానుగా!"

"ఎవరికిచ్చేశావూ!?"


"మూడోవాడు వచ్చేడు. మీరు తీసుకురమ్మనమన్నారని తీసుకువెళ్ళాడు." అన్నది అవ్వ. ఈ మాటలు విని 'గతుక్కు' మన్నారు.

"వాణ్ణి మేము పంపలేదే!" అన్నారు. అవ్వ వెలవెలబోయింది. జరిగిన విషయం అంతా చెప్పింది. అంతా విని వాళ్లు మూఁడుముఖాలేశారు.

"ఐనా, నీకు దాచే ముందు చెప్పాము కదా! మాలో ఏవక్కరొచ్చినా యివ్వొద్దని!—ముగ్గురమూ రానిదే ఎందుకుయిచ్చావు?" అన్నాడు మొదటివాడు.

"ఇలా జరుగుతుందని నాకేం తెలుసూ? తెలీక యిచ్చేశాను." అన్నది అవ్వ.

"మంచిపని చేశావు!—తెలీక యిచ్చావో, తెలిసేయిచ్చావో... అదంతా మాకు అనవసరం. మా డబ్బు అంతా మెలా యివ్వ


మీ బిడ్డ...
1, 3 సంవత్సరముల మధ్య, శాఖాహారులైన మగ బిడ్డలలో, లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలవల్ల తేలుచున్నది.
తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట, కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.
సకాలంలో జమ్మివారిని సలహా చేయండి.


బిడ్డల లివర్ & స్ప్లీను వ్యాధులకు
జమ్మిస్
లివర్ క్యూర్
జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్స్, మైలాపూర్, మద్రాసు-4.
బ్రాంచీలు: విజయవాడ, తాళంకివారి వీధి, గవర్నర్ పేట. విజయనగరము పెత. త్రిపురాండవారి వీధి.

# ★ చక్కని తీర్పు ★

కుంటావో యిచ్చుకో...!" అన్నారు వాళ్ళు.

"నేనేమయినా పని చేస్తానా?... పనిచేసినా అంత డబ్బు ఎక్కణ్ణుంచి తీసుకు వస్తాను? — నా ముసలితనంలో వాడుకుందుకు దాచుకున్న ధనం యిచ్చేస్తాను. తీసుకోండి!" అన్నది అవ్వ బ్రతిమలాడుతూ.

"అబ్బే! అదేమీ వీల్లేదు. ఇచ్చావా సరేసరి, లేకుంటే న్యాయాధికారికి ఫిర్యాదు చేస్తాం!" అన్నాడు మొదటివాడు.

"న్యాయాధికారికిమనం 'దొంగ'లం అని తెలియబరిస్తే" అన్నాడు రెండోవాడు.

"దాని మీదనే చెబుతాం! మనతోపాటు దాన్నీ...జైలులో పెడతారు." అన్నాడు మొదటివాడు. అవ్వ 'చెప్పవద్ద'ని కాళ్ళా, వేళ్ళా పడింది. ఏమీ లాభం లేకపోయింది.

వారిద్దరూ న్యాయాధికారి దగ్గరకు వెళ్ళి—"అయ్యా! మేము ముగ్గురం కలిసి, యీ అవ్వదగ్గర కొంత డబ్బు దాచుకున్నాము. ఆ డబ్బు మేము ముగ్గురం వస్తే కాని యివ్వవద్దని చెప్పాము. కాని యీ అవ్వమాత్రం మాలో ఒకడు రాగానే యిచ్చేసింది. ఈవిషయమై విచారించాలి!" అని మనవి చేసుకున్నారు.

"అవ్వా! ఇది నిజమేనా?" అని అడిగాడు న్యాయాధికారి—"నిజమే బాబూ! నాకు తెలీకయిచ్చేశాను. వాడు నన్ను మోసం చేసి తీసుకు వెళ్ళిపోయాడు. అందుకని, నా ఆస్తి కూడా .వీరికి యిచ్చేస్తానంటున్నాను. దానికి వీరు ఒప్పుకోవడం లేదు." అని దీనంగా చెప్పింది అవ్వ.

న్యాయాధికారి చాలాదూరం ఆలోచించాడు. "అవ్వదగ్గర మీరిచ్చినంత ధనం యెలావస్తుంది?— కాబట్టి ఆవిడ యిస్తానన్న ధనం తీసుకోనండి. ఆ మూడో వాణ్ణి వెతకడానికి ప్రయత్నించండి!" అన్నాడాయన.

"అదేమీ వీల్లేదు! మీరూ యిలా అంటే బావుండదు. మా ధనం అంతా మాకు రావాలి!" అని యిద్దరూ మొండికేశారు.


అప్పుడు న్యాయాధికారి యిలా తీర్పు చెప్పాడు—"ఈ విషయంలో అవ్వదే తప్పు...! వారు ముగ్గురూ రాకుండా, ఒకడు రాగానే డబ్బుని యిచ్చేసింది! అందుకుగాను అవ్వే ఆ ధనాన్ని యిచ్చుకోవాలి!—" ఇంకా యేమో అనబోతూ వుండగా అవ్వ "ఏం న్యాయం బాబూ! మీరూ యిలా ముసిలిముండను అన్యాయం చేస్తారా?" అని దీనంగా చూసింది. దొంగలిద్దరి ముఖాలూ 'అంత' అయినయ్!

"వుండు! అప్పుడే అలాతొందరపడతావేం? పూర్తిగా చెప్పనివ్వు!- ఐతే యింకో విషయం! ఆ'ధనం' వారు చెప్పిన దాని ప్రకారం యీ ఇద్దరికీ కూడా యివ్వడానికి వీల్లేదు. న్యాయంగా-ఆ ముగ్గురూ వచ్చి ధనం అడిగ్గానే ముగ్గురికీ ఆ ధనం అవ్వ యిచ్చేయాలి!" అని న్యాయాధికారి అవ్వతో అన్నాడు

"అవ్వా! నువ్వు నీ ఆస్తి నేమీ వీరికి యివ్వ నక్కర లేదు. వీళ్లు మూడోవాణ్ణికూడా వెతికి తీసుకొని నీ దగ్గరకు వస్తారు. అప్పుడా మూడోవాణ్ణి ఆ 'ధనం' అడిగి తీసుకొని ముగ్గురుకూ యిచ్చేయ్! వెళ్లు!!"

ఆమాటలు విని అవ్వ "దండాలు ...బాబూ! దండాలు!!" అంటూ వెళ్ళిపోయింది.

తర్వాత న్యాయాధికారి వారిద్దర్నీ చూసి-"మీరు వెళ్లవచ్చు! ఆ మూడోవాణ్ణిగాని వెతికి తీసుకువచ్చినట్టయితే, మీధనం దమ్మిడీ తక్కువ గాకుండా యిచ్చేస్తాను!" అన్నాడు. వాళ్లు "ఈయనేదో న్యాయం చేస్తాడని వస్తే, ఆ యిచ్చే డబ్బుకూడా యివ్వకుండా చేశాడే! వూరుకుంటే ఆడబ్బయినా వచ్చేది!" అనిగుణుస్తూ, తెల్లముఖాలేసుకు వెళ్లిపోయారు, మూడోవాణ్ణి వెతికేందుకు! మూడోవాడు అప్పటికీ యిప్పటికీ అంతే లేదు! ★




హకల్ బెరిఫిన్
వెల రూ. 2-0-0
పోస్టుఖర్చులు అదనము.
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు-1.